# గొంతెమ్మ కోరికలు

– ఇలపావులూరి మురళీమోహనరావు

ఆరోజు విజయకు పెళ్లి చూపులు. ఇల్లంతా హడావిడిగా వుంది. ఊళ్లోనే వుంటున్న విజయ మేనత్త శుభ, మామయ్య సాయిబాబు ఉదయాన్నే వచ్చారు. విజయ అమ్మ సుభద్ర కంగారుగా అటు ఇటు తిరుగుతూ మాటి మాటికి 'యావండోయ్' అని భర్తను కేక వేస్తూ ఇల్లు కడుగుతున్నది. విజయ నాన్న రంగారావు సాయిబాబుతో కలిసి గుమ్మాలకు మామిడి తోర ణాలు కడుతున్నాడు.

''ఏమేవ్! పాలకెళ్లిన అబ్బాయి ఇంకా రాలేదు. గేదెను కొనడానికి వెళ్లాడా ఏం?'' అన్నాడు రంగారావు.

సాయిబాబు నవ్వుతూ ''వస్తాడులే బావా. వాడేం పసివాడు కాదుకదా! ఇక్కడి బూత్‌లో దొరికి వుండవు'' అన్నాడు.

స్కూటర్ ఆగిన శబ్దం వినిపించింది. బుట్టనిండా పాల పాకెట్లతో వచ్చాడు ప్రమోద్.

''ఏంటిరా ఇంత ఆలస్యమైంది? గబగబా కానీ యండి పన్లు. పెళ్లి వాళ్లొచ్చే టైమవుతున్నది'' అన్నాడు రంగారావు.

''నాన్నా! నువ్వు హడావిడి పడకు. ఈరోజు జరిగేది పెళ్లి కాదు. పెళ్లి చూపులు మాత్రమే. ఇలాంటివి ఇంతకుముందు ఇరవై చూశాం'' తాపీగా అన్నాడు ప్రమోద్.

కొడుకు మాటల్లోని హాస్యానికి నవ్వుకోవాలో, వ్యంగ్యానికి బాధపడాలో అర్థంకాలేదు రంగారా వుకు.

విజయ మరీ అందగత్తె కాకపోయినా కురూపి మాత్రం కాదు. ఐదారు సంవత్సరాల నుండీ సంబం ధాలు చూస్తున్నారు. ఇపుడు పాతిక సంవత్సరాలు దాటాయి. భార్యాభర్తలిద్దరూ దిగులు చెందే స్థితికి చేరారు.

బంధువులు, స్నేహితులు ఎవరు ఏ సంబంధం తెచ్చినా వెంటనే వారిని ఆహ్వానించేవాడు రంగారావు. అమ్మాయి రంగు తక్కువని కొందరు, కట్నం తక్కు వని కొందరూ, జాతకాలు కలవలేదని కొందరు... ఇలా రకరకాల వంకలతో సంబంధం కుదిరినట్లే కుదిరి చేజారిపోతున్నాయి.

ఈలోపల ఖాళీగా వుండటం దేనికని విజయ ఒక ప్రైవేట్ కంపెనీలో స్టెనోగా చేరింది. వెయ్యి రూపా యల జీతంతో మొదలైన ఉద్యోగం నేడు రెండున్నర వేలకు చేరింది.


ఒక్కొక్క సంబంధం రాగానే ఐ.ఎ.యస్.కు సెలెక్టయినట్లు ఫీల వడం, అది తప్పిపోగానే కలెక్ట రయ్యే ఛాన్సు మిస్సయినట్లు బాధ పడటం అలవాటైపోయింది రంగా రావుకు. 'ఈ సంబంధం అయినా కుదిరితే ఎంత బావుణ్ణు' అనుకుం టున్నాడు.

పెళ్లి కొడుకు బొంబాయి వద్ద ఏదో పారిశ్రామికవాడలో పనిచేస్తున్నాడు. బాగా చదువుకున్నవాడు. తల్లిదం డ్రులు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తు న్నారు. ఇద్దరబ్బాయిలు, ఒక ఆడ పిల్ల వారికి. ఈ అబ్బాయి ఇంటికి పెద్ద కొడుకు.

ఇంటికి పెద్ద కోడలు కావడమంత దౌర్భాగ్యం లేదని, ఈ సంబంధం వదులుకోమని చాలామంది శ్రేయో భిలాషులు సలహా ఇచ్చారు. మరో ఒకటి రెండు సంవత్సరాలలోనే ఆ ఇంటికి మరో కోడలు వస్తుందని, అప్పుడు పెద్ద కోడలు ఇంటి పనిమ నిషిగానే మిగులుతుందని, చిన్న కోడలు అపురూపం అవుతుందని అనుభవజ్ఞులు అంటుంటారు. ఆ ఉద్దేశ్యంతోనే మొదట్లో అలాంటివి రెండు... సంబంధాలు తిరస్కరించాడు రంగారావు... రాను రాను విజయకు వయసు మీరుతుండ... ఎలాంటివాడు దొరికినా కళ్లు మూసుకు... చెయ్యాలని నిర్ణయించుకున్నారు. ఆ ఫలితమే ఈ సంబంధం.

సుభద్ర, శుభలు కలిసి విజయకు తలంటి... పట్టుచీర కట్టి అలంకరించారు. విజయను తనివితీ... చూశారు అందరూ.

''నా కూతురు బంగారం బావా! ఈ సంబంధం... కుదిరితే నా అంత అదృష్టవంతుడు వుండడ...



ఆనందభాష్పాలు రాలుస్తూ అన్నాడు రంగారావు.

“కానీ ఎక్కడో బొంబాయి సంబంధం చేస్తున్నారు. కావాలనుకున్నప్పుడల్లా నా తల్లిని ఎలా చూడగలను?” కన్నీరు కారుస్తూ అన్నది సుభద్ర.

కాసేపు అందరి మనసులూ బరువెక్కాయి.

వాకిట్లో టాక్సీ హారన్ మోగింది. అందరూ అలర్టయ్యారు. రంగారావు, సాయిబాబు బయటకు, విజయ, శుభ లోపలకు పరిగెత్తారు. సుభద్ర దిక్కులు చూడసాగింది.

టాక్సీలోనుంచి వరుడు సుధాకర్, తల్లిదండ్రులు కమల, ఆంజనేయులు, సుధాకర్ అక్కయ్య కోమలి దిగారు. వెనుక స్కూటర్ మీద మధ్యవర్తి గురునాథం వచ్చాడు.

“నమస్కారం బావగారూ” చేతులు జోడించి నమస్కరించాడు రంగారావు.

పరిచయాలయ్యాయి.

అందరూ లోపలకు వచ్చారు. శుభ అందరికీ కాఫీలు తెచ్చింది. “బావగారు కాఫీతో సరిపుచ్చుతున్నారే!” నవ్వుతూ అన్నాడు ఆంజనేయులు.

“లేదు బావగారూ టిఫిన్లు కూడా రెడీ అయ్యాయి. అమ్మాయిని చూడగానే ఆ కార్యక్రమం కూడా...” అన్నాడు రంగారావు.



“ఓహో! చూశావటే మీ అన్నయ్యగారి చాకచక్యం! అమ్మాయి నచ్చిందంటేనే మనకు టిఫిన్ ప్రాప్తం” పెద్దగా నవ్వుతూ అన్నాడు ఆంజనేయులు.

అందరూ పకపకా నవ్వారు.

“అన్నయ్యగారూ అమ్మాయి ఫోటోలోనే మాకు నచ్చింది. లేకపోతే అంతదూరం నుండీ ఛార్జీలు పెట్టుకొని ఎలా వస్తాం? మనం ఇక ఇతర విషయాలు మాట్లాడుకుందాం” అన్నది కమల.

“మాట్లాడుకోవచ్చు లేమ్మా. ముందు అమ్మాయిని చూడనీ. ఫోటోలో చూడటం వేరు. విడిగా చూడటం వేరు. కొంతమంది ఫోటోజెనిక్ ఫేస్లు” అన్నది కోమలి.

“అలాగే చూద్దాం లేమ్మా. గోదావరి దాకా వెళ్లి కాళ్లు తడుపుకోకుండా వస్తామా? బావగారూ అమ్మాయిని తీసుకురండి” అన్నాడు ఆంజనేయులు.

సుభద్ర, శుభ విజయను తీసుకొచ్చారు. విజయ తల దించుకుని కూర్చుంది.

అందరి దృక్కులూ విజయను శల్యపరీక్ష చెయ్యసాగాయి. రంగారావు, సుభద్రల గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

రెండు నిముషాలు గడిచాయి.

“అన్నయ్యగారూ... మేం ఒకసారి అలా బయటకు వెళ్లి వస్తాం” లేస్తూ అన్నది కమల.

నలుగురూ లేచి బయటకు వెళ్లారు. గురునాథం వాళ్లతో వెళ్లాడు. విజయ లోపలకు వెళ్లింది.

“ప్రమోదూ వాళ్లేం మాట్లాడుకుంటున్నారో తలుపు చాటునుండి వినిరా” పురమాయించింది సుభద్ర కొడుకును.

రెండు నిముషాల తర్వాత ప్రమోద్ వచ్చాడు.

“నాన్నా! వాళ్లకు ఒక్కతే కూతురు. కొడుకు మంచి ఉద్యోగంలో వున్నాడు. వీలైనంత ఎక్కువగా కట్నకానుకలు గుంజాలి అనుకుంటున్నారు” చెప్పాడు ప్రమోద్.

“ఏవండీ! అసలు ఇది మంచి సంబంధమేనంటారా?” నీరసంగా అడిగింది సుభద్ర భర్తను.

“గుర్నాధంగారు మనకు బాగా తెలిసినవాడే కదా! మంచిది కాకపోతే ఎందుకు తెస్తాడు?” పరధ్యానంగా అన్నాడు రంగారావు.

ఇంతలోనే పెళ్లివారు లోపలకు వచ్చారు.

“బావగారూ గుర్నాధంగారు మీ గురించి అంతా చెప్పారు. కట్నం మాత్రం రెండు లక్షలకు తగ్గం. అదికాక లాంఛనాలన్నీ మామూలే” అన్నాడు ఆంజనేయులు.

“బావగారూ...” ఏదో అనబోయాడు రంగారావు.

“మీరూరుకోండి రంగారావుగారూ. ఆమాత్రం అందరూ ఇస్తున్నారు ఈరోజుల్లో. మీ శ్రేయోభిలాషిని. సరే అనండి” అన్నాడు గురునాథం.

“ఐదువేల నూట పదహార్లు ఆడపడుచు లాంఛనాలు మామూలే” అన్నది కమల.

“పట్టుచీర కాక” సవరించింది కోమలి.

“అమ్మాయి పెళ్లయిన తరువాత ఉద్యోగం చెయ్యాలి. ఇంట్లో కూర్చుంటే కుదరదు” అన్నాడు సుధాకర్.

“అలాగే బాబూ... అమ్మాయి ఇప్పుడు కూడా ఉద్యోగం చేస్తున్నది.”

“అన్నయ్యగారూ. అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలు. చీటికి మాటికీ అమ్మాయిని పుట్టింటికి పంపమంటే మేము పంపము. ఎప్పుడైనా సంవత్సరానికి ఒకసారి. అది కూడా మీరు ఛార్జీలు ఇస్తేనే. అలాగే మీరు కూడా. అమ్మాయిని చూడాలని నెలా రెణ్ణెల్లకొకసారి వస్తే మాత్రం మాకు ఇబ్బందవుతుంది” చెప్పింది.

కన్నీళ్ల పర్యంతమయ్యాడు రంగారావు.

“చీటికి మాటికి అంతంత ఛార్జీలు భరించి మేము మాత్రం రాగలమా చెల్లెమ్మా? ఆడపిల్ల మహాలక్ష్మే కానీ ఆ లక్ష్మి మనది కాదు కదమ్మా. అలాగే” అన్నాడు.

“కట్నం మాత్రం నెలరోజులు ముందుగానే ఇవ్వాలి. అన్నీ కొనుక్కోవాలి కదా! ఆలస్యం అయితే మాత్రం సంబంధం కాన్సిల్” అన్నది కోమలి.

కోమలి మాటలు ఆడపెళ్లి వాళ్లందరికీ బాధను కలిగించాయి. ఆంజనేయులు, కమలలు మాత్రం మురిపెంగా చూశారు కూతురిని.

''ఎంత మాటమ్మా! తప్పకుండా ఇస్తాం'' అన్నాడు రంగారావు.

''అమ్మాయి ఎన్నేళ్లనుంచి ఉద్యోగం చేస్తున్నది?'' అడిగాడు సుధాకర్.

''ఐదేళ్లనుంచీ బాబూ. దాని ఎక్స్పీరియన్స్‌తో ఎక్కడైనా ఉద్యోగం దొరుకుతుంది'' చెప్పాడు రంగారావు.

''ఐసీ... జీతమెంత?''

''రెండున్నర వేలు బాబూ''

''ఐసీ... అంటే... ఏవరేజ్ నెలకు రెండువేలు వేసుకున్నా సంవత్సరానికి పాతికవేలు. ఐదేళ్లకు లక్షా పాతిక. మరి ఆ డబ్బు అమ్మాయికివ్వరా?''

రంగారావు నివ్వెరపోయాడు.

''బాబూ... సంపాదిస్తుందని మా అమ్మాయిని మేము ప్రత్యేకంగా చూడలేదు. ఇంటి మనిషే అనుకున్నాం. తన డబ్బుతోనే అమ్మాయి తన పర్సనల్ ఖర్చులన్నీ నెట్టుకొచ్చింది. నాన్నా ఇవిగో అంటూ అమ్మాయి నా చేతిలో పెడితే అవి ఎంత అని నేనెన్నడూ చూడలేదు. తన కోసం ఎంత ఖర్చు పెట్టింది మా కోసం ఎంత ఖర్చు పెట్టింది అనే లెక్కలు మేము ఏనాడూ వెయ్యలేదు. కనుక అలా అగడటం న్యాయం కాదు'' అన్నాడు.

బుగ్గలు నొక్కుకుంది కమల.

''అయ్యో... ఇదేం చోద్యం అన్నయ్యగారూ. ఆ లక్ష్మి మనది కాదని ఇప్పుడే కదా అన్నారు. మరి ఆ లక్ష్మి సంపాదించే డబ్బు మాత్రం మనదౌతుందా! హవ్వ! ఆడపిల్ల డబ్బు వాడుకున్నారా? అంటే అమ్మాయి సంపాదించినదానికి మరికొంత వేసి కట్నం ఇస్తున్నారన్నమాట!! అదేం కుదరదు. మా అబ్బాయి చెప్పినట్లు మొత్తం కాకపోయినా... పోనీ... లక్ష రూపాయలైనా ఇవ్వాల్సిందే'' పెద్దగా అన్నది.

''అమ్మా... అంత మాటనకండి. ఆడపిల్లను కన్నందుకు నాకు జరిమానా వెయ్యకండి. మరో పాతిక ఎలాగోలా సర్దుతాను. మీకు దణ్ణం పెడతాను'' దుఃఖంతో పూడుకుపోయిన స్వరంతో చేతులు జోడించి అన్నాడు రంగారావు.

''నాన్నా ఆగు.'' పెద్దగా అరిచింది విజయ.

ఆమె కళ్లు చింత నిప్పుల్లా వున్నాయి. ఆవేశంతో ఎద పొంగుతున్నది. పళ్లు కటకట శబ్దం చేస్తున్నాయి.

''ఏమయ్యా పెళ్లికొడకా... నీవు పదేళ్ల... ఉద్యోగం చేస్తున్నావు. మధ్యవర్తి చెప్పింది ... అయితే నీకు ఆరువేలు జీతం వస్తుంది. అంటే ... త్సరానికి డబ్బైరెండు వేలు. అంటే పదేళ్లకు ... ఏడు లక్షలు. నువ్వు పుట్టినప్పటినుంచి తల్లి... డ్రుల దగ్గరే వున్నావు. తిండి అక్కడే తింటున్నా... కాబోయే పెళ్లాంగా అడుగుతున్నాను.. ఏదీ... ఏడు లక్షలు చూపించు...''

''అమ్మాయ్...'' బిత్తరపోతూ అన్నాడు రంగారావు.

''నా తండ్రి రెక్కలు ముక్కలు చేసుకుని చెప్పి... చదువొచ్చింది. ఆ చదువు వల్లనే చిన్న ఉద్యో... వచ్చింది. ఆ ఉద్యోగం వల్ల వచ్చే డబ్బు మా మా... కివ్వాలా లేక ముక్కూ మొహం తెలియని నీకివ్వాలా... తినడానికి ఇంత ఇచ్చి మిగిలింది దాచుకోడానికి నే... ఈ ఇంటి పేయింగ్ గెస్ట్‌ననుకున్నావా? ఈ ఇం... ఆడపడుచునను కున్నావా? పద. పెళ్లి చేసుకుని మ... ద్దరం విడిగా వుందాం. నీ ఏడు లక్షలు తీసుకు... నా లక్ష రూపాయలు నేను తెస్తాను'' తీవ్ర స్వరం... అన్నది విజయ.

పెళ్లికొడుకు తరపువారిలో వణుకు మొదలైంది.

''ఆ ... ఎంత కావరం? ఈ అమ్మాయికి చిన్నా పెద్దా లేదా?'' అన్నది కమల.

''ఆహా... మీ గొంతెమ్మ కోరికలకు తల వంచి... మంచి అమ్మాయి. కాదంటే కావరమా కాబోయే అత్త... గారూ. నన్ను కన్నందుకు, పెంచినందుకు, చదివి... చినందుకు అయిన ఖర్చంతా మీరు భరించారా... పెళ్లి కానంతవరకూ ఆడపిల్ల కూడా ఇంటి బా... తలు పంచుకోవాలి.

పెళ్లయిన తరువాతే ఆమె పరాయి సొత్తు. నేనేమై... ఇల్లునో, పొలాన్నో, స్థలాన్నో అనుకున్నారా ఒకసా... అమ్మేసిన తరువాత దులపరించుకుని పోవడానికి... రక్తమాంసాలున్న మనిషిని. పెళ్లైన తరువాత మా వా... వరూ నన్ను చూడటానికి వీల్లేదంటున్నారే! పెళ్లయి... తరువాత మీ అబ్బాయిని మీరు చూడకుండా వుం... గలరా? మీకు మీ కొడుకెంతో నేను మావాళ్లకం... కాదూ? ఆడపిల్లకు కూడా అనురాగం, మమకార... అనుబంధాలుంటాయని మీకు తెలియదా? ... అల్లుడు కూడా మీలాగే వుంటే ఈ ఆడపడుచుగా... ఎలా వచ్చిందట మీతో? చిన్నా పెద్దా గౌరవ... లేకుండా మా నాన్నతో నోటికొచ్చినట్లు వదరుతున్నా... ఆడపిల్ల నుండి ఆశించాల్సింది మంచి ప్రవర్తనే కా... మనీ పర్సులు కాదు. మీలాంటి ధనాంధులను చే... కుంటే నేను వెళ్లేది కాపురానికి కాదు. కా... లేవండి. నేను చీపురుకట్ట ఎత్తకముందే బయ... వెళ్లి పరువు దక్కించుకోండి'' ఆవేశంతో అ... కాళిలా ఊగిపోతున్న విజయని చూసి నివ్వెరపోయి... నిజమే మాట్లాడింది కదా అనుకున్నాడు మధ్యవర్తి.

★

## మీనా పోయే, రమ్య వచ్చే



'మీనా ఓ దర్శకుడి ప్రేమలో పడిందని, త్వరలో వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారనే' వార్త ఆ మధ్య గుప్పుమంది. 'మళ్లీ ఇప్పుడు ఆ వార్త గురించి సమాచారం ఏదీ బయటకు రావడంలేదు. ఇంతకీ ఆ దర్శక, హీరోయిన్‌ల ప్రేమకథ ఏమయింది?!... ఆ ప్రేమ మధ్యలోనే డ్రాప్ అయిందని వినికిడి. మీనా తల్లి తన కూతురికి ఏవేవో మాటలు చెప్పి కూతురి మనసులోంచి ఆ దర్శకుడిని పూర్తిగా చెరిపేసిందట. ఎంతయినా హీరోయిన్ తల్లి కాబట్టి 'కన్విన్స్' చేయడంలో గొప్ప టెక్నిక్ వుండి తీరుతుంది. అలా మీనా అతడిని మర్చిపోయింది. అతడు కూడా ఏమనుకున్నాడో, ఏమో మీనాను మరిచిపోయాడట. అయితే ఈ ప్రేమకథలో సరికొత్త మలుపు ఏమిటంటే- ఆ దర్శకుడు ఈమధ్య ఓ సినిమా ద్వారా రమ్యకృష్ణకు తమిళ రంగంలో విపరీతమైన డిమాండ్ వచ్చేలా చేసాడు. మరోలా చెప్పాలంటే 'రమ్యకృష్ణ ప్రస్తుతం తమిళ రంగంలో నంబర్ వన్ హీరోయిన్ కావడానికి అతడే కారణం'. ఆ కృతజ్ఞతతోనే కాబోలు రమ్యకృష్ణ అతడి ప్రేమలో పడిందట... కృతజ్ఞత ప్రేమ!

**-జె. వి. బాబు**

